# సమాజ నిర్మాణంలో యువత కీలకపాత్ర పోషించాలి

## జిల్లా అదనపు ఎస్పీ సంజీవ్ రావు



**సంగారెడ్డి, ఏప్రిల్ 14 ( సిరి న్యూస్ )**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి పురస్కరించుకొని తెలంగాణ అంబేద్కర్ సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా రన్ ఫర్ (అంబేద్కర్ పరుగు) కార్యక్రమాన్ని సోమవారం ఉదయం ఐబి నుండి పాత బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వరకు పెద్ద ఎత్తున నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అదనపు ఎస్పీ సంజీవ్ రావు విచ్చేసి రన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పి మాట్లాడుతూ నేటి యువత అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని, యువత విద్యపై దృష్టి పెట్టాలని, చెడు వ్యసనాలకు వెళ్లకుండా దేశభక్తితో సమ సమాజ నిర్మాణంలో యువత కీలకపాత్ర పోషించాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు కొండాపురం జగన్ మాట్లాడుతూ యువత నేటి యువత అంబేద్కర్ని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని చెడు వ్యసనాలను దూరంగా ఉండి విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతూ ఈ రన్ ను నిర్వహిస్తున్నామని తెలిపారు, ఈ కార్యక్రమంలో కొండాపురం జగన్, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు దుర్గాప్రసాద్, యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షుడు కూన వేణుగోపాల్, సంగారెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, అశోక్, అనంతయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి దమ్మగల మురహరి, జిల్లా కార్యదర్శి జెల్ల సురేష్, సర్పంచ్ సాగర్, విజయరావు, రామారావు, నర్సింగ్ రావు, నాగరాజ్, నందకిషోర్, ఎంబీసీ జిల్లా అధ్యక్షుడు హనుమంతు, జిల్లా దళిత సంఘాల నాయకులు మన్నె యాదగిరి, కట్టెల సదానందం, ప్రకాష్, పోతురాజ్ తరుణ్ తదితరులు ఉన్నరు.

# కళ్యాణ రామచంద్రస్వామి ఆలయ నిర్మాణ పనులు పరిశీలన

**గుమ్మడిదల, ఏప్రిల్ 14 సిరి న్యూస్**



మండల కేంద్రమైన గుమ్మడిదలలో శ్రీ కళ్యాణ రామచంద్ర స్వామి ఆలయ నిర్మాణ పనులను వరంగల్ శ్రీనివాస్ అయ్యగారు సోమవారం పరిశీలించారు. పురాతన ఆలయంను తొలగించి నూతన ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. గుమ్మడిదల ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గ్రామస్తుల ప్రోత్సాహంతో దాతల సహకారంతో నూతన ఆలయ నిర్మాణం జరుగుతుంది. ప్రస్తుతం ఆలయం మండపం పనులు చురుకుగా సాగుతున్నాయి. భారీ మొత్తంలో నిర్మాణం చేపడుతున్న ఈ ఆలయంకు భక్తులు దాతలుగా ముందుకు వస్తున్నారు. కార్యక్రమంలో వంశపారంపర్య ధర్మకర్త అచ్యుత్, గుమ్మడిదల గ్రామ దేవాలయ కమిటీ అధ్యక్షులు మద్దుల బాల్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు. పడమటి లక్ష్మారెడ్డి, గౌరవ సలహాదారు బాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్ల చుక్కయ్య గౌడ్, ఉపాధ్యక్షులు పోచుగారి సంజీవరెడ్డి,సరెడ్డి గారి వెంకట్రాంరెడ్డి, ఉపాధ్యక్షులు ఆకుల ఆంజనేయులు, కుంటి మల్లేశం, కోశాధికారి. పోచుగారి రవీందర్ రెడ్డి. ప్రచార కార్యదర్శి. పోచగారి శ్రీనివాస్ రెడ్డి, బుచ్చగారి రామ్ రెడ్డి కుతాడి వీరేశం పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్‌కు నివాళులు

**అందోల్, ఏప్రిల్ 14 సిరి న్యూస్:**



అందోల్ –జోగిపేట మున్సిపల్ పరిధిలో ఉన్న అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి మున్సిపల్ కమిషనర్ తిరుపతి. పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ రచయిత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ ఆశయాలని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ పాటిస్తూ అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని కోరారు. కులమతలకు అతీతంగా ప్రతి ఒక్కరూ దేశాభివృద్ధిలో భాగస్వామ్యమై ప్రగతికి బాటలు వేయాలన్నారు.

# ఘనంగా అంబేద్కర్‌కు నివాళులు

**సంగారెడ్డి, ఏప్రిల్ 14 ( సిరి న్యూస్)**



సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సంగారెడ్డి పట్టణంలోని పాత బస్టాండ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన దేశానికి అందించిన సేవలు, త్యాగాలను చింతా ప్రభాకర్ స్మరించుకున్నారు...కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ,గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, మాజీ సి డి సి, చైర్మన్ లు కాసాల బుచ్చిరెడ్డి, విజేందర్ రెడ్డి, శివరాజ్ పాటిల్, మాజీ జడ్పీటీసీ కొండల్ రెడ్డి, ఆర్ వెంకటేశ్వర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**నారాయణఖేడ్ ఏప్రిల్ 14 సిరి న్యూస్)**



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సంద ర్భంగా నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు భూపాల్ రెడ్డి నివాళుల ర్పించారు.అయన సేవలు, త్యాగాలు దేశానికి చిరస్మరణీయంగా నిలుస్తాయని, సమాజంలో సమానత్వానికి, విద్య హక్కుల కోసం పోరాడిన మహోన్నత నాయకుడిని ఈ తరం తరాలు గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.అంబేద్కర్ ఆశయాలస్ఫూర్తితోనే నేటియువత ముందుకు సాగాలని, న్యాయం, సమానత్వం, స్వాతంత్ర్యం అనే విలువలు మన సమాజానికి బలాన్ని ఇస్తాయని భూపాల్ రెడ్డి పేర్కొన్నారు. అంబేద్కర్ ఎవరు ఒకరికి సొంతం కాదు అంబేద్కర్ అనే మహానీయులు అందరివాడు అని తెలిపారు.ఈ సందర్భంగా స్థానిక నాయకులతో కలిసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఖేడ్,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తుర్కపల్లి మాజీ సర్పంచ్ పరమేష్, మాజీ జడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మండల పార్టీ అధ్యక్షులు పరమేష్, మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు నవాబ్,పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ అభిషేక్ షేర్కర్,మాజీ సర్పంచ్లు సంగప్పా ,వెంకటేశం,రాజు, సల్మాన్, కృష్ణ, ప్రసాద్,పాల్గొన్నారు.

# సామాజిక సమానత్వం కోసం పోరాడిన అంబేద్కర్ : ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి

**నారాయణఖేడ్ ఏప్రిల్ 14 (సిరి న్యూస్)**



నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలో, నిజాంపేట్,మండలం శాఖాపూర్ గ్రామంలో క%శీ%గ్గి మండలం తడ్కల్ గ్రామంలో సోమవారం భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో సామాజిక సమానత్వం కోసం పోరాటంలో కీలక పాత్ర పోషించారన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆయన రచించిన రాజ్యాంగంపట్ల వారి పట్ల వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై భీమ్ జై బాబు జై సంవిధాన్ అభియాన్ పాదయాత్ర కార్యక్రమం చేపట్టడం జరిగిందని రాజ్యాంగా రక్షణ కోసం అందరం కలిసికట్టుగా పోరాటం చేయాలన్నారు. అది మన అందరి బాధ్యతని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.